సాక్షి
అనకాపల్లి
బుధవారం । 9 । ఆగస్టు । 2023



'జీవన' సౌందర్యం

ఒకప్పుడు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఆదివాసీలు నేడు ఆధునికత వైపు అడుగులు వేస్తున్నారు. 8లో



రెండో క్యాజువాలిటీ పనులు

విశాఖ: కేజీహెచ్‌లో రెండో క్యాజువాలిటీ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. రూ.30 లక్షలు మంజూరు చేశారు.



అప్పన్నకు నిత్యకల్యాణం

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి మంగళవారం ఉదయం నిత్యకల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.

న్యూస్‌రీల్

శారదానదిపై ఫుట్ ఓవర్ బ్రిడ్జి

నిధుల మంజూరుకు కేంద్రమంత్రి అనుమతి కోరిన ఎంపీ సత్యవతి



కేంద్ర మంత్రి ఇంద్రజిత్ సింగ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ సత్యవతి

అనకాపల్లి టౌన్: కశింకోట-వెదురుపర్తి గ్రామాల మధ్య గల శారదానదిపై కాలినడక వంతెన నిర్మాణానికి రూ.2 కోట్ల 85 లక్షల నిధులు అవసరమని, ఎంపీ నిధులను ఇందుకు వినియోగించేందుకు అనుమతులు ఇవ్వాలని ఎంపీ డాక్టర్ బి.వి.సత్యవతి కోరారు. ఢిల్లీలో మంగళవారం కేంద్ర స్టాటిస్టిక్స్ అండ్ కార్పొరేట్ వ్యవహారాల మంత్రి ఇంద్రజిత్ సింగ్‌కు ఆమె ఈమేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కశింకోట గ్రామస్తులు నిత్యం శారదా నది దాటి వెదురుపర్తి గ్రామానికి వ్యవసాయ కార్యకలాపాలు, పశువుల పెంపకం, సాగు కోసం వస్తుంటారని, వర్షాకాలంలో ఈ నది దాటడం చాలా ప్రమాదకరంగా మారిందని, అనేక విషాద సంఘటనలు, ప్రాణనష్టం జరిగాయని వివరించారు.


మార్కెట్ యార్డుకు పూర్వ వైభవం



మార్కెట్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ పలకా యశోద

అనకాపల్లి టౌన్: బెల్లం రైతులకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించి, మార్కెట్ యార్డుకు పూర్వ వైభవం తీసుకువస్తామని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పలకా యశోద చెప్పారు. స్థానిక రింగ్‌రోడ్డు మార్కెట్ కమిటీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ ఏడాది మార్కెట్‌కు బెల్లం దిమ్మలు తక్కువగా వచ్చాయని, దీనికి గల కారణాలపై దృష్టి సారిస్తామని, గ్రామాల వారీగా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, మార్కెట్ యార్డుకు బెల్లం తరలించడం వల్ల కలిగే లాభాలను వివరిస్తామని ఆమె పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ కార్యదర్శి డి.శకుంతల, కమిటీ ఉపాధ్యక్షుడు కరక సోమునాయుడు, సభ్యులు సీటిపల్లి లక్ష్మి, మరిపల్లి శోభ, బొబ్బిలి శ్యామల, ఈగల నూకరత్నం, దాడి తులసీకుమారి, పిట్ల అప్పలరాజు, ఒమ్మి మధుబాబు, కొణతాల విజయ్‌కుమార్, గుండా రమేష్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

కొండకర్లలో పర్యటించిన జెడ్పీ సీఈవో



కొండకర్లలో పర్యటించిన జెడ్పీ సీఇవో శ్రీరామమూర్తి

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని కొండకర్లలో జిల్లా పరిషత్ సీఈవో శ్రీరామమూర్తి మంగళవారం పర్యటించారు. 'నా దేశం-నా భూమి' కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు పరిశీలించేందుకు ఆయన ఆవ సోమవరం, కొండకర్లలో పర్యటించారు. కొండకర్ల గెస్ట్ హౌస్ పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, జెడ్పీటీసీ లాలం రాంబాబు, కో ఆప్షన్ జెడ్పీ సభ్యుడు నర్మాల కుమార్, ఎంపీపీ భర్త కోన లచ్చన్నాయుడు పాల్గొన్నారు.


జలాశయాలు కళకళ

కోటి ఆశలతో ఖరీఫ్ సాగుకు..

- వరుణుడి కరుణతో పుష్కలంగా నీటి నిల్వలు
- ఆయకట్టులో జోరుగా వరి నాట్లు
- జిల్లాలో వరి సాగు అంచనా విస్తీర్ణం 82 వేల హెక్టార్లు
- సాగునీటికి భరోసా ఇస్తున్న ఇరిగేషన్ అధికారులు



నిండు కుండలా రైవాడ జలాశయం



పెద్దేరు జలాశయం నుంచి గేట్ల ద్వారా దిగువకు విడుదల చేస్తున్న మిగులు నీరు

దేవరాపల్లి/నాతవరం: జిల్లాలో ఖరీఫ్ వరి నాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలతో జిల్లాలోని అన్ని జలాశయాల్లో నీటి నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి. వరుణుడి కరుణతో వాతావరణం అనుకూలించడంతో అన్నదాతల్లో ఆనందం వెల్లివిరిసింది. కోటి ఆశలతో ఖరీఫ్ సాగు పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. జిల్లాలో రైవాడ, పెద్దేరు, కోనాం, తాండవ, కల్యాణపులోవ, వరహా తదితర ప్రధాన జలాశయాలతోపాటు మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు (చెరువులు, ఆనకట్టలు) 2,880 ఉన్నాయి. రైవాడ, కోనాం, పెద్దేరు జలాశయాల నుంచి ఇప్పటికే ఖరీఫ్ సాగుకు పంట కాలువల ద్వారా నీటిని విడుదల చేశారు. తాండవ రిజర్వాయర్ నుంచి ఆయకట్టుకు ఈనెల 10వ తేదీన నీటిని విడుదల చేస్తామని ప్రాజెక్టు డీఈ స్వామినాయుడు ప్రకటించారు. దీంతో జలాశయాలపై ఆధారపడి ఉన్న ఆయకట్టుతోపాటు ఇతర నీటివనరులు ఉన్న పల్లపు ప్రాంత పొలాల్లో సైతం ఖరీఫ్ వరి నాట్లు జోరుగా సాగుతున్నాయి. గత ఏడాది కంటే జలాశయాల్లో నీటి నిల్వలు మెరుగ్గా ఉండటంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 82 వేల హెక్టార్లలో ఖరీఫ్ వరి సాగు అంచనా విస్తీర్ణం కాగా ప్రస్తుతం 15 శాతం మేర నాట్లు వేసినట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. అన్ని జలాశయాల్లో పుష్కలంగా నీటి నిల్వలు ఉండటంతో ఖరీఫ్ పంటలకు సాగునీటికి ఢోకా ఉండబోదని భరోసా ఇస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే రైవాడ, కోనాం, పెద్దేరు జలాశయాల నుంచి ఖరీఫ్‌కు సాగునీటిని విడుదల చేశామని, మిగిలిన జలాశయాల పరిధిలో రైతులు కోరిన వెంటనే విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నామని జలవనరుల శాఖ అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ఖరీఫ్ సాగుకు 450 ఆర్‌బికేల ద్వారా 23,245 క్వింటాళ్ల వరి విత్తనాలు రైతులకు సకాలంలో పంపిణీ చేశారు. సాగుకు కావలసిన వివిధ రకాల ఎరువులు 35,355 మెట్రిక్ టన్నులు ఆర్బీకేలలో సిద్ధంగా ఉంచారు.

రిజర్వాయర్లలో జలకళ

జలాశయం	గరిష్ట నీటిమట్టం	ప్రస్తుతం	ఆయకట్టు (ఎకరాలలో)
రైవాడ	114 మీటర్లు	110.25	15,353
కోనాం	101.25 మీటర్లు	98.20	12,276
పెద్దేరు	137 మీటర్లు	138.75	15,105
తాండవ	380 అడుగులు	390.10	51,465
కల్యాణపులోవ	460 అడుగులు	453.00	4485



తాండవ రిజర్వాయరు కనువిందు

నీటిని పొదుపుగా వాడుకోవాలి



జిల్లావ్యాప్తంగా మేజర్, మీడియం మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి నీటిని రైతులు, ప్రజాప్రతినిధుల అభీష్టం మేరకే ఆయకట్టుకు విడుదల చేస్తున్నాం. ప్రస్తుతం జలాశయాల్లో నీటి నిల్వలు పుష్కలంగా ఉన్నాయి. రైతులు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకుంటే అన్ని విధాలుగా బాగుంటుంది. నీరు నిల్వ ఉంటే వచ్చే ఏడాది ఖరీఫ్ సీజన్‌లో సాగుకు ధీమాగా ఉండొచ్చు. అన్నీ సమకూరడంతో రైతులు ధీమాగా ఉన్నారు.

-కె. సూర్యకుమార్, ఎస్ఈ, ఇరిగేషన్, ఉమ్మడి విశాఖ జిల్లా

పుష్కలంగా ఎరువులు



జిల్లాలోని జలాశయాల దిగువన గల ఆయకట్టుతోపాటు పల్లపు ప్రాంతాల్లో ఖరీఫ్ వరి నాట్లు జోరుగా సాగుతున్నాయి. వర్షాధారమైన మెరక ప్రాంతాలలో మాత్రం మందకొడిగా నాట్లు జరుగుతున్నాయి. జిల్లాలో 82 వేల హెక్టార్లలో ఖరీఫ్ వరి నాట్లు వేయాల్సి ఉండగా ప్రస్తుతం 15 శాతం మేర నాట్లు పూర్తయ్యాయి. జిల్లాలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో యూరియా, డీఏపీ పుష్కలంగా అందుబాటులో ఉన్నాయి. ఖరీఫ్ వరి నాట్లు వేసిన రైతులంతా పంటల నమోదు (ఈ క్రాప్) చేయించుకోవాలి.

-బి.మోహన్‌రావు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి

స్వాతంత్య్ర దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష

తుమ్మపాల: స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించిన ఆయన ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించే వేడుకలను పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. మైదానంలో ఏర్పాట్లను పోలీస్, రెవెన్యూ శాఖ, సౌండ్ సిస్టమ్ ఏర్పాట్లను సమాచార శాఖ డీపీఆర్వో పర్యవేక్షించాలన్నారు. వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలను జిల్లా విద్యాశాఖ అధికారి, తాగునీరు శానిటేషన్ ఏర్పాట్లను జీవీఎంసీ జోనల్ కమిషనర్, డీపీవో చూడాలన్నారు. వ్యవసాయం, ఉద్యానశాఖ, పశుసంవర్ధక శాఖ, మత్స్య, అటవీ, నీటి సరఫరా, జిల్లా గ్రామీణాభివృద్ధి, వైద్య, పట్టణాభివృద్ధి, డ్వామా, బీసీ, ఎస్సీ, ఎస్టీ, అభివృద్ధి శాఖలు జిల్లాలో ఆయా శాఖల అభివృద్ధిని తెలిపేలా శకటాలను రూపొందించి, ప్రదర్శనలో ఉంచాలన్నారు. జాయింట్ కలెక్టర్ మెరిట్ సర్టిఫికేట్లను పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమాల అనుసంధానం, పర్యవేక్షణను ముఖ్య ప్రణాళిక అధికారి, జీఎస్‌డబ్ల్యూఎస్ ప్రత్యేక అధికారికి అప్పగించారు.

11న ప్రభుత్వ ఐటీఐలో అప్రెంటిస్ మేళా

నర్సీపట్నం: ప్రభుత్వ ఐటీఐలో మేధా సర్వో గ్రూపు ఆఫ్ కంపెనీస్ (హైదరాబాద్) ఈనెల 11న అప్రెంటిస్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసాచారి తెలిపారు. ఐటీఐ పాసైన విద్యార్థులు, కొత్తగా రిలీవ్ అయినవారు మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మేళాకు వచ్చే విద్యార్థులు విధిగా ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఒక సెట్ జెరాక్స్ కాపీలతో ఉదయం 10 గంటలకు ప్రభుత్వ ఐటీఐలో హాజరు కావాలన్నారు. వెల్డర్ 25, ఎలక్ట్రీషియన్ 300, ఫిట్టర్ 300, ఎలక్ట్రానిక్ మెకానిక్ 100 ట్రేడ్లలో ఉత్తీర్ణులైన 25 ఏళ్ల లోపు వయస్సు కలిగిన వారు మాత్రమే మేళాకు అర్హులని ప్రిన్సిపాల్ తెలిపారు.

నా మట్టి.. నా దేశం

- 'నేల తల్లికి నమస్కారం.. వీరులకు వందనం'
- నేటి నుంచి అన్ని పంచాయతీల్లో ప్రారంభం
- గ్రామాల్లో సేకరించిన మట్టి కలశాలతో ఢిల్లీకి..
- ఉపాధి హామీ నిధులతో మొక్కలు, శిలాఫలకాలు
- ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో మార్గదర్శకాల జారీ




మొక్కను నాటుతున్న దృశ్యం

సాక్షి, విశాఖపట్నం: ప్రజల్లో దేశభక్తిని పెంపొందించడానికి, వారిని ఉత్తేజ పరచడానికి 'నా మట్టి-నా దేశం', 'నేలతల్లికి నమస్కారం-వీరులకు వందనం' పేరిట కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా దీనిని చేపడుతోంది. ఈనెల 9 నుంచి 15 వరకు గ్రామ పంచాయతీలు, మండల ప్రధాన కార్యాలయాలు, పట్టణ ప్రాంతాల్లోనూ నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని దేశం కోసం త్యాగాలు చేసిన స్వాతంత్య్ర సమరయోధులు, రక్షణ రంగం, కేంద్ర సాయుధ దళాలు, పోలీసు శాఖల్లో పని చేసి పదవీ విరమణ చేసిన వారిని లేదా ప్రాణాలర్పించిన వారి కుటుంబ సభ్యులను గ్రామస్తుల సమక్షంలో ఘనంగా సత్కరిస్తారు. ఆ త్యాగమూర్తుల పేరిట శిలాఫలకాలను ఏర్పాటు చేస్తారు. వాటి చుట్టూ దీపాలంకరణ చేసి వారి త్యాగాలను స్మరించుకుంటూ కృతజ్ఞతలు తెలియజేస్తారు. వారితో ప్రతిజ్ఞ చేయిస్తారు. జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపిస్తారు. శిలాఫలకాల వద్ద ఉన్న మట్టిని కలశాల్లోకి సేకరించి మండల కేంద్రానికి, ఆ తర్వాత జిల్లా కేంద్రానికి పంపిస్తారు. మండలానికో యువకుడిని ఎంపిక చేసి వారితో ఆ మట్టి కలశాలను దేశ రాజధాని ఢిల్లీకి పంపిస్తారు. స్వాతంత్య్రం సిద్ధించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దీర్ఘకాలం ఉండే 75 మొక్కలను అనువైన చోట నాటుతారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న వారికి సర్టిఫికెట్లు కూడా అందజేస్తారు.

'ఉపాధి' నిధులతో..

ఈ కార్యక్రమంలో శిలాఫలకాలు ఏర్పాటు, మొక్కలు కొనుగోలు, నాటడం సహా ఇతర ఖర్చులను ఉపాధి హామీ నిధుల నుంచి ఖర్చు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. అలాగే శిలాఫలకాల రూపకల్పనకు అయ్యే ఆర్ట్ వర్క్ సమాచారాన్ని వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. జిల్లా అటవీ శాఖ, ఉద్యాన శాఖ, డ్వామా పీడీలు సమన్వయం చేయాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులను ఆహ్వానిస్తారు.

అన్ని ఏర్పాట్లు చేశాం..



జాతీయత, సమైక్యతా భావాన్ని పదిమందిలో స్ఫూర్తి కలిగించడానికి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించారు. ఉమ్మడి విశాఖ జిల్లాలోని 975 గ్రామాల్లోనూ ఈనెల 9 నుంచి చేపడతారు. దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులను స్మరించుకోవడం, ఇంకా జీవించి ఉన్న ఇలాంటి వారిని ఘనంగా సత్కరించడం దీని ముఖ్య ఉద్దేశం. గ్రామాల్లో శిలా ఫలకాలను సిద్ధం చేస్తున్నాం. ప్రతి గ్రామంలోనూ పండగ వాతావరణంలో దీనిని నిర్వహిస్తాం.

-శ్రీరామ్మూర్తి, సీఈవో, జిల్లా పరిషత్, విశాఖపట్నం

మళ్లీ విజయం మనదే

- వైఎస్సార్‌సీపీ ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరు
- జగనన్న మరోసారి సీఎం కావడం ఖాయం
- పార్టీ యువజన విభాగం ఆత్మీయ సమావేశంలో మంత్రి అమర్‌నాథ్

కశింకోట: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. మండలంలోని తేగాడ గ్రామం వద్ద మంగళవారం రాత్రి వైఎస్సార్ సీపీ యువజన విభాగం కార్యవర్గ సభ్యుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న ఎన్నికలకు ఇప్పటి నుంచి పార్టీ శ్రేణులు, యువజన విభాగంతోపాటు అనుబంధ విభాగాల కార్యకర్తలు కష్టపడి పనిచేసి మళ్లీ అధికారంలోకి రావడానికి దోహదపడాలన్నారు. రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేస్తూ అత్యధిక ప్రజాదరణ పొందుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కొనలేక ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమవుతున్నాయన్నారు. అయినా తమ విజయానికి ఎటువంటి ఎదురుండదన్నారు. మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావడం ఖాయమన్నారు. పార్టీలో కష్టపడి పని చేసిన వారికి పదవులు ఇచ్చి గుర్తింపు, గౌరవాన్ని అందజేస్తారని, నిరుత్సాహపడవద్దన్నారు. ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ యువజన విభాగంలో పనిచేసిన వారికి భవిష్యత్‌లో మంచి ఉన్నతి, గుర్తింపు ఉంటాయన్నారు.

పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ మాట్లాడుతూ పార్టీ యువజన విభాగం శ్రమించి మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడానికి దోహదపడాలన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పాలిశెట్టి సురేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, జెడ్పీటీసీ సభ్యుడు దంతులూరి శ్రీధర్‌రాజు, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, మండల వైఎస్సార్ సీపీ సచివాలయ కన్వీనర్ కలగా గున్నయ్యనాయుడు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, పార్టీ కశింకోట మండల అధ్యక్షుడు మలసాల కిషోర్, అనకాపల్లి యువజన విభాగం నాయకుడు జాజుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీ యువజన విభాగం ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అమర్‌నాథ్

'ఓటు'పాట్లు లేకుండా..

చురుగ్గా ఓటర్ల జాబితా సవరణ

- ఇంటింటా పరిశీలన చేస్తున్న బీఎల్‌వోలు
- 21వ తేదీ వరకు కొనసాగనున్న సర్వే
- 18 ఏళ్లు నిండిన వారికి కొత్తగా ఓటు హక్కు
- నమోదు చేసుకోవాలని కోరుతున్న అధికారులు



పోలింగ్‌బూత్‌ల పరిశీలనకు వెళ్తున్న ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, ఎస్‌డీసీ రామలక్ష్మి (ఫైల్)


నక్కపల్లి: ఎన్నికల సమయంలో ఓటు హక్కు వినియోగించుకునే ఓటరు ఎటువంటి ఇబ్బంది పడకుండా.. వివాదాలకు తావు లేకుండా ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. 18 ఏళ్లు నిండినవారందరికీ వచ్చే సాధారణ ఎన్నికల్లో ఓటుహక్కు కల్పించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం చురుగ్గా జరుగుతోంది. మీ ఓటు ఎక్కడ ఉంది? మీరు ఏ డోరు నెంబరులో ఉంటున్నారు? అదే నెంబరులో మీ ఓటు ఉందా లేదా? మీ ఇంట్లో పదుల సంఖ్యలో ఓట్లు ఉన్నాయా, ఉంటే ఏం చేయాలి.. అనే సమస్యలకు పరిష్కారం చూపేందుకు, తప్పొప్పులను సరిచేసేందుకు ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం జిల్లావ్యాప్తంగా చురుగ్గా జరుగుతోంది. బీఎల్‌వోలు ఇంటింటికీ తిరిగి అత్యంత పగడ్బందీగా పరిశీలిస్తున్నారు. పాత ఓటర్ల జాబితాలో తప్పులను సరిచేయడంతోపాటు, కొత్త ఓటర్ల నమోదు కోసం చేపట్టిన ఈ కార్యక్రమం గత నెల 21న ప్రారంభమయింది. ఈనెల 21వరకు కొనసాగుతోంది. కొత్తగా ఓటరు నమోదుతోపాటు, చనిపోయిన వారిని తొలగించడం, మార్పులు చేర్పులు, తదితర సవరణల కోసం బీఎల్‌వోలు ఓటర్ల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. వివాదాలకు తావు లేకుండా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించడంతో అధికార యంత్రాంగం పారదర్శకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. నియోజకవర్గాలకు నియమితులైన ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం పక్కాగా జరుగుతోంది. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతో ముందుగానే సమావేశాలు ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించి ఈ ప్రక్రియను ప్రారంభించారు.

అవసరమైతే బూత్‌ల విభజన

ఒక పోలింగ్‌బూత్‌లో 1500 నుంచి 2 వేల కంటే ఎక్కువ ఓట్లు ఉంటే ఇక నుంచి 1500 ఓట్లు మాత్రమే బూత్ పరిధిలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. 1500 ఓట్లు దాటితే కొత్త బూత్‌కు సిఫార్సు చేయనున్నారు. ఈ జాబితా సవరణలో ప్రధానంగా పేర్లలో తప్పులు, నియోజకవర్గాలు, అడ్రసులు, ఫోన్ నెంబర్లు, గుర్తింపుకార్డులు, మార్పులు చేర్పులు ఇలా అన్ని రకాల పొరపాట్లను సరిచేయనున్నారు. వలస వెళ్లిన వారి ఓట్లు స్వగ్రామంలో ఉంచాలా, వలస ఉన్న చోట వుంచాలా అనే విషయంలో ఓటరు అభిప్రాయాన్ని బట్టి బీఎల్‌వోలు తుది నిర్ణయం తీసుకుంటారు. తొలగింపుల విషయంలో వచ్చిన దరఖాస్తులను ఈఆర్‌వో, ఏఈఆర్‌వోలు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఆమోదించాలని ఎన్నికల సంఘం ఆదేశించింది.

ఆన్‌లైన్‌లో మార్పులు చేర్పులు

ఓటు చేర్పు, మార్పుల కోసం ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో ఓటరు పోర్టల్, సీఈవో లాగిన్‌లోకి వెళ్లి నమోదు చేసుకోవాలి. ఓటర్ హెల్ప్‌లైన్ యాప్‌లో కూడా సంప్రదించవచ్చు. ఇందులో ఫారం 6, ఫారం 6 ఏ, ఫారం 7, ఫారం 8, ఫారం 8 ఏ ఉంటాయి. ఫారం 6 ఓటరు జాబితాలో పేరు లేని వారి కోసం, 18 ఏళ్లు నిండిని వారి కోసం, ఓటును ఒక నియోజకవర్గం నుంచి మరో నియోజకవర్గానికి మార్చుకునేందుకు ఉపయోగించాలి. ఉపాధి కోసం ఇతర దేశాలకు వెళ్లిన ఎన్ఆర్ఐలు ఓటు కావాలంటే ఫారం 6 ఏ ఇవ్వాలి. తగిన ఆధారాలు సమర్పించాలి. ఫారం 7 అభ్యంతరాలు, ఫిర్యాదుల కోసం ఉపయోగించాలి. చనిపోయిన వారిని తొలగించేందుకు ఇది ఉపయోగపడుతుంది. ఫొటో, ఎపిక్ కార్డులో తప్పులు సరిచేయడం, వయసు, అడ్రసు, జెండర్, రిలేషన్‌షిప్ సరిచేయడం కోసం ఫారం 8ను ఉపయోగించాల్సి ఉంటుంది.



ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితా పరిశీలిస్తున్న అధికారులు, బీఎల్‌వోలు (ఫైల్)

పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ



ఓటర్ల జాబితా సవరణ-2024 జిల్లాలో చురుగ్గా జరుగుతోంది. ఈ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహిస్తున్నాం. బీఎల్‌వోలు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్ల జాబితాల సవరణ, కొత్త ఓటరు కోసం దరఖాస్తుల సేకరణ చేస్తున్నారు. ముఖ్యంగా 18 నిండిన యువకులు ఓటుహక్కు నమోదు చేయించుకోవాలి. ఓటుహక్కుపై వీరు అవగాహన పెంచుకుని మంచి సుపరిపాలన అందించే ప్రతినిధులను ఎన్నుకోవాలి. ఓటర్ల జాబితా సవరణపై జిల్లాలో పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నాం.

-వెంకటరమణ, డీఆర్వో/ జిల్లా డిప్యూటీ ఎన్నికల అధికారి

నాలుగో విడత మరో 235 మొబైల్ ఫోన్లు

రికవరీ చేసి యజమానులకు అందజేసిన ఎస్పీ మురళీకృష్ణ

అనకాపల్లి టౌన్: పోయిన మొబైల్ ఫోన్లను రికవరీ చేయడంలో సరికొత్త రికార్డులు సృష్టించిన జిల్లా పోలీసులు నాలుగో విడతగా మరో 235 ఫోన్లను యజమానులకు అందజేశారు. మంగళవారం తమ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఈ విషయం తెలిపారు. వీటి విలువ సుమారు రూ.43 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. ఇంత వరకు మొత్తం 692 మొబైల్ ఫోన్లు (విలువ సుమారు రూ.కోటి 11 లక్షలు) రికవరీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. దేశంలో వివిధ రాష్ట్రాలు, రాష్ట్రంలో వివిధ జిల్లాల నుంచి మొబైల్‌ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొబైల్ మిస్సింగ్ పోర్టల్ సీఈఐఆర్(www.ceir.govi.in)లో పోయిన మొబైల్ ఫోన్ వివరాలు నమోదు చేయాలన్నారు. వాటి జాడ కనిపెట్టేందుకు ఐటీ కోర్ బృందం కృషి చేస్తుందన్నారు. ఫోన్ పోయిన వెంటనే జిల్లా పోలీస్ వాట్సాప్ నంబర్: 95052 00100కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఎఫ్ఐఆర్ కట్టకుండా, పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండా సులభతరమైన ఈ విధానంలో జిల్లా పోలీసులకు మొబైల్ వివరాలను తెలియజేస్తే బాధితులకు త్వరితగతిన అందజేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. అనంతరం ఎస్పీ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వ్యక్తులకు ఫోన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్, అదనపు ఎస్పీ (క్రైం) పి.సత్యనారాయణరావు, ఇన్‌స్పెక్టర్లు లక్ష్మణ్ మూర్తి, చంద్రశేఖర్, అప్పలనాయుడు, పైడపునాయుడు తదితరులు పాల్గొన్నారు.



సెల్ ఫోన్ అందిస్తున్న ఎస్పీ మురళీకృష్ణ

క్లుప్తంగా

ప్రేమించి మోసగించిన వ్యక్తిపై కేసు

గొలుగొండ: పెళ్లి చేసుకుంటానని నమ్మించి యువతిని మోసం చేసిన వ్యక్తిపై గొలుగొండ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జోగుంపేట గ్రామ పంచాయతీకి చెందిన చిట్టి శివప్రసాద్(24), పప్పుశెట్టిపాలెం గ్రామానికి చెందిన సత్య అనే యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి రెండేళ్ల పాటు ఆమె వెంట తిరిగాడు. ఆపై పెళ్లికి నిరాకరించాడు. దీంతో శివప్రసాద్‌పై సత్య గొలుగొండ పోలీసులకు సోమవారం రాత్రి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు మంగళవారం ఇరువర్గాలను విచారించారు. అప్పటికీ శివప్రసాద్ సత్యతో పెళ్లికి అంగీకరించకపోవడంతో అతనిపై కేసు నమోదు చేసినట్టు ఇన్‌ఛార్జి ఎస్‌ఐ ధనంజయ్‌నాయుడు తెలిపారు. ఇలా ఉండగా సత్యకు గతంలో పెళ్లై విడాకులు తీసుకున్న తరువాత తనతో ప్రేమ వ్యవహారం జరిగిందని శివప్రసాద్ తెలిపాడు.

అదృశ్యమైన వ్యక్తి ఆచూకీ లభ్యం

మునగపాక: మండలంలోని చెర్లోపాలెం గ్రామానికి చెందిన కరెడ్ల పెంటారావు ఆచూకీ లభ్యమైందని ఎస్‌ఐ మహమ్మద్ ఆలీ షరీఫ్ తెలిపారు. మూడు రోజులుగా గ్రామానికి చెందిన పెంటారావు కనిపించలేదంటూ అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. కుటుంబ సభ్యులు పెంటారావు కోసం గాలించారు. దీంతో పెంటారావు ఆచూకీ లభ్యమైనట్టు తెలుసుకున్న ఎస్‌ఐ ఆలీ మంగళవారం సంబంధిత కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు.

అక్రమ మద్యం పట్టివేత

ఎస్.రాయవరం: మండలంలో కొత్తరేవుపోలవరం గ్రామంలో గరికిన ఎర్రయ్య అనే వ్యక్తి 40 మద్యం సీసాలుతో పట్టుబడినట్టు ఎస్‌ఐ ప్రసాద్‌రావు మంగళవారం తెలిపారు. గ్రామం శివారులో మద్యం సీసాలు తరలిస్తున్నట్టు సమాచారం రావడంతో పట్టుకుని అరెస్టు చేసినట్టు ఎస్‌ఐ తెలిపారు.

జీవన సౌందర్యం

ఒకప్పుడు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఆదివాసీలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారు. అక్షరాస్యతా శాతం పెంచేందుకు ప్రభుత్వాలు చేపట్టిన కార్యక్రమాలు మంచి ఫలితాలనిస్తున్నాయి. కేవలం పూసలను దుస్తులుగా ధరిస్తూ జీవనం సాగించే బోండా జాతి గిరిజనుల్లో నేటి తరం జీవనశైలి మారుతోంది. అక్షరాస్యత దిశగా అడుగులు వేస్తున్న యువత కొలువుల్లో స్థిరపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం..

- ఆధునికత వైపు ఆదివాసీల అడుగులు
- పెరుగుతున్న అక్షరాస్యత
- కొలువుల్లో స్థిరపడుతూ ఆదర్శం
- సత్ఫలితాలిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్యక్రమాలు



చదువులో నిమగ్నమైన బోండా గిరిజన బాలిక



ఒనకడిల్లీ సంతకు వస్తున్న పాత తరం బోండా మహిళలు

ముంచంగిపుట్టు: ఈ ఆధునిక ప్రపంచంలో నేటికీ అర్ధనగ్నంగా జీవించే జాతి ఉన్నారంటే నమ్మశక్యం కాకపోయినా నమ్మాల్సిందే. బట్టలు లేకుండా కేవలం పూసలను దుస్తులుగా ధరిస్తూ జీవిస్తున్న ఆదివాసీలు ఆంధ్ర–ఒడిశా సరిహద్దు ప్రాంతంలో నేటికీ జీవిస్తున్నారు. ఆచార వ్యవహారాలను పాటిస్తూ మారుతున్న కాలానికి అనుగుణంగా జీవన విధానాన్ని మార్చుకుంటున్నారు.

ఎత్తయిన కొండలమాటున..

ప్రకృతితో మమేకమై స్వచ్ఛమైన మనసుతో జీవించే మనషులు బోండా జాతి ఆదివాసీలు. ఏవోబీ సరిహద్దు ప్రాంతమైన ఒడిశాలోని మల్కన్‌గిరి జిల్లాకు చెందిన అంద్రహల్, ఒనమనాల్ ఆదివాసీల గ్రామాలున్నాయి. సుమారు 32 గ్రామాల్లో బోండా జాతి ఆదివాసీలు నివసిస్తున్నారు. బాహ్య ప్రపంచానికి దూరంగా అటవీ ప్రాంతంలో ఎత్తయిన కొండల మాటున ఈ గ్రామాలు ఉన్నాయి. వీరి జీవన విధానం చాలా ఆశ్చర్యకరంగా ఉంటుంది.

మహిళలదే పైచేయి

కుటుంబంలో మహిళలదే పైచేయి. కుటుంబం కోసం కష్ట పడేది కూడా మహిళలే. బోండా జాతి మహిళలు కేవలం పూసల్నే దుస్తులుగా ధరించి నేటికి జీవిస్తున్నారు. అటవీ ప్రాంతంలో దొరికే కొండ చీపుర్లు, తేనె, అడ్డాకులు, దుంపలు, వెదురు కొమ్ములు, జీలుగు కల్లు వంటివి సేకరించి వారపు సంతకు వచ్చి అమ్మకాలు చేపడతారు. ఆంధ్రా–ఒడిశా రాష్ట్రాల సరిహద్దులో జరిగే ఒనకడిల్లీ వారపు సంతే ఆధారం.

ఫొటోకు డబ్బులివ్వాల్సిందే!

ప్రతీ గురువారం ఒనకడిల్లీలో జరిగే వారపు సంతలో మాత్రమే బోండా జాతి గిరిజనులు కనిపిస్తారు. దేశంలో నలుమూలల నుంచి వచ్చే పర్యాటకులతోపాటు విదేశీ పర్యాటకులు సైతం వీరితో ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపుతుంటారు. అయితే ఫొటోలు దిగడం వల్ల ఆయుష్షు తగ్గిపోతాదని నమ్మకంతో అందుకు ఒప్పుకోరు. వారి అనుమతి లేకుండా ఫొటోలు తీయడానికి ప్రయత్నిస్తే దాడికి దిగుతారు. రూ.200 నుంచి రూ.500 వరకు డబ్బులు తీసుకొని ఫొటోలు దిగుతారు. వాటితో జీలుగుకల్లు తాగుతారు. ఇలా సేవించడం వల్ల ఫొటో దిగడం వల్ల పోయిన ఆయుష్షు మళ్లీ పొందుతామని చెబుతుంటారు. వీరిని చూసేందుకు ఏటా అక్టోబర్ నుంచి జనవరి వరకు అధికసంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. ఒనకడిల్లీ సంత అంతా బోండా జాతి ఆదివాసీలు అమ్ముతున్న అటవీ వస్తువులతో నిండి ఉంటుంది. వారు తీసుకువచ్చే జీలుగుకల్లును సైతం సేవించేందుకు పర్యాటకులు ఆసక్తి చూపుతుంటారు.

'ఆశాకిరణ్' సహకారంతో..

ఆధునికతకు దూరంగా జీవనం సాగిస్తున్న బోండా జాతి ఆదివాసీలను మార్చాలనే సంకల్పం ఒడిశాకు చెందిన ఆశా కిరణ్ అనే స్వచ్ఛందసంస్థ నడుం బిగించింది. చిన్నారులకు విద్య అందించాలన్న ఉద్దేశంతో పాఠశాలలను ఒడిశా ప్రభుత్వ సహకారంతో ఏర్పాటుచేసింది. సుమారు పదేళ్లుగా కష్టపడి విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేసింది. పాత తరాన్ని మార్చలేకపోయినా ప్రస్తుత తరాన్ని మార్చగలిగింది. విద్యలో రాణిస్తూ ప్రభుత్వ, ప్రైవేట్ కొలువులు సాధిస్తున్నారు. వీరికి కుల, ఆదాయ ధ్రువపత్రాలను ఒడిశా ప్రభుత్వం మంజూరు చేయడంతోపాటు అన్నిరంగాల్లోను ప్రోత్సాహం అందిస్తోంది. చైతన్యవంతులుగా తీర్చిదిద్దిన ఆశా కిరణ్ సంస్థను ఒడిశా ప్రభుత్వం సత్కరించింది.



ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సులుగా పనిచేస్తున్న బోండా జాతి యువతులు

వెలుగులు నింపిన వైఎస్సార్

సాక్షి,పాడేరు : ప్రపంచ దేశాల్లో ఆదివాసీలకు సుముచిత స్థానం ఉంది. వీరి పుట్టుక, జీవన విధానాలు, సాంస్కృతిక, ఆచార, సంప్రదాయాలకు విశేష ఆదరణ ఉంది. ప్రస్తుత ఆధునిక యుగంలోను ఆదివాసీ సమాజం తమ ఆచార, సంప్రదాయాలను కొనసాగిస్తోంది, స్వచ్ఛమైన నవ్వుతో నిర్మలమైన మనసు ఉన్న వీరిని ఆదివాసీయేతర సమాజం కూడా గౌరవిస్తుంది.

- ఆదివాసీల హక్కులు, చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమర్థవంతంగా అమలుచేస్తున్నాయి.
- దివంగత సీఎం వైఎస్ రాజశేఖరెడ్డి గిరిజనులకు కార్పొరేట్ స్థాయిలో ఆరోగ్యశ్రీ ద్వారా ఉన్నత వైద్యం అందుబులోకి తెచ్చారు.
- అడవిపై అన్ని హక్కులు ఆదివాసీలకే ఉండేలా అటవీ హక్కుల చట్టాన్ని కూడా సమర్ధవంతంగా అమలుచేసి ఆదివాసీల గుండెల్లో ఆయన సుస్థిర స్థానం సంపాదించుకున్నారు.
- వైఎస్ మరణాంతరం ఆయన ఆశయ సాధనే లక్ష్యంగా తనయుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారు.
- జిల్లాలో 8 లక్షల మంది ఆదివాసీలు ఉన్నారు. అందుకు తగ్గట్టుగానే వారి సంక్షేమానికి ఆర్థిక ప్రగతికి రాష్ట్ర ప్రభుత్వం రూ.వేల కోట్లు వెచ్చిస్తోంది.



దల్లాపల్లిలో ఆదివాసీ మహిళ

సీజనల్ వ్యాధుల కట్టడికి మిషన్ ఇంద్రధనుష్



టీకాల కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డాక్టర్ మురళీధర్

మునగపాక: జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ మురళీధర్ మంగళవారం మునగపాక పీహెచ్‌సీని తనిఖీ చేశారు. టీకాలు వేసే గదిని, మందు నిల్వ చేసే విధానాన్ని పరిశీలించారు. మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. జాతీయ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. సీజన్‌లో ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి నంది విమలగిరి, జిల్లా గణాంకాల అధికారి రామచంద్రరావు, సీహెచ్‌వో దేవకాంత, ఆరోగ్య పర్యవేక్షకులు ఎం.ఉమామహేష్, వైద్య సిబ్బంది, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఖ్యాతి పెంచేలా పనిచేయాలి



పైలట్లతో సమావేశమైన జోనల్ మేనజర్ రవికిరణ్

నర్సీపట్నం: ప్రభుత్వానికి, అరబిందో ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్‌కు పేరు తెచ్చేలా 108, 104, 102 పైలట్లు పని చేయాలని జోనల్ ఫ్లీట్ మేనేజర్ రవికిరణ్, జిల్లా మేనేజర్ త్రినాథ్ పేర్కొన్నారు. ఏరియా ఆస్పత్రిలో మంగళవారం జిల్లాలో పని చేస్తున్న పైలట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కమ్యూనికేషన్ స్కిల్స్‌తో పాటు వర్షాకాలంలో పైలట్లకు డ్రైవింగ్‌లో మెలకువలు, సిగ్నలింగ్ వ్యవస్థపై అవగాహన కల్పించారు. అంబులెన్స్‌లో ఎక్విమెంట్ పనిచేసే విధానాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం, అనకాపల్లి డివిజన్ల అపరేషన్ ఎగ్జిక్యూటివ్ శామ్యూల్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి



బయ్యవరం-నరసింగబిల్లి రైల్వేస్టేషన్ల మధ్య సత్తిబాబు మృతదేహం

కశింకోట: మండలంలోని బయ్యవరం–నరసింగబిల్లి రైల్వే స్టేషన్ల మధ్య మంగళవారం రైలు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. తుని రైల్వే ఎస్‌ఐ షేక్‌అబ్దుల్ మారూఫ్ అందించిన వివరాలివి. అనకాపల్లి నుంచి తుని వైపు వెళుతున్న గుర్తు తెలియని రైలు కింద పడి కొత్తపల్లి గ్రామానికి చెందిన మాటూరి సత్తిబాబు (42) మృతి చెందాడు. మృతదేహాన్ని తుని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి మార్చురిలో భద్రపరిచామని ఎస్‌ఐ తెలిపారు. మృతుని వివరాలను కుటుంబ సభ్యులకు తెలియపరిచామన్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారన్నారు.

బెల్టు షాపు నిర్వాహకుడి అరెస్టు

100 మద్యం బాటిళ్లు స్వాధీనం



మద్యం బాటిళ్లతో పట్టుబడిన శ్రీను

మాకవరపాలెం: బెల్టు దుకాణం నిర్వహిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి, 100 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామని ఎస్‌ఐ రామకృష్ణారావు తెలిపారు. బూరుగుపాలెంలో బెల్టు దుకాణం నిర్వహిస్తున్నట్టు ముందస్తు సమాచారంతో సోమవారం రాత్రి దాడి జరిపి నిర్వాహకుడు గేదె శ్రీనును అరెస్టు చేశామని, మద్యం స్వాధీనం చేసుకున్నామని ఎస్‌ఐ తెలిపారు. కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టుకు అప్పగించామన్నారు.

మేడ పైనుంచి పడి వ్యక్తి మృతి



మృతి చెందిన శ్రీనివాసరావు

అనకాపల్లిటౌన్: శిథిలావస్థలో గల భవనం మేడ పై నుంచి పడి ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందాడు. స్థానికులు, పోలీసుల కథనం మేరకు వివరాలివి. గవరపాలెం ప్రాంతానికి చెందిన కణితి శ్రీనివాసరావు(41), నాగు, ప్రభాకర్ కలిసి చింతావారి వీధి సమీపంలో బోయినవారి వీధిలో శిథిలావస్థకు చేరిన భవనం మేడపైకి వెళ్లి సోమవారం రాత్రి మద్యం సేవించారు. పూటుగా మద్యం సేవించిన శ్రీనివాసరావు అక్కడే నిద్రలోకి జారుకోగా, నాగు, ప్రభాకర్‌లు తమ ఇళ్లకు వెళ్లిపోయారు. అయితే మేడ మెట్లు లేని మార్గంలో శ్రీనివాసరావు మద్యం మత్తులో వెళ్లి పైనుంచి కిందికి పడిపోవడంతో తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. టాటానగర్‌లో ప్రైవేట్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు నెల రోజుల క్రితం అనకాపల్లి వచ్చాడు. సంఘటన స్థలాన్ని డీఎస్పీ వి.సుబ్బరాజు, పట్టణ సీఐ దాడి మోహన్‌రావు, క్లూస్ టీమ్ బృందం శ్రీనివాసరావు మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి తండ్రి సూరిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్‌ఐ సింహాచలం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించారు.

బుచ్చెయ్యపేట సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవానికి అంగీకారం



సూరిబాబు భార్యతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బుచ్చెయ్యపేట: బుచ్చెయ్యపేట సర్పంచ్ పదవి ఎన్నిక జరగకుండా ఏకగ్రీవం చేసేందుకు నాయకులు అంగీకారానికి వచ్చారు. బుచ్చెయ్యపేట సర్పంచ్‌గా గెలిచిన సుంకరి సూరిబాబు ట్రాక్టర్ బోల్తా పడడంతో గత ఏడాది నవంబర్ 16వ తేదీన మృతి చెందారు. ప్రస్తుత ఉప ఎన్నికల్లో భాగంగా బుచ్చెయ్యపేటలో పోటీ లేకుండా మృతుడి భార్య సుంకరి లక్ష్మికి సర్పంచ్ పదవి ఇవ్వాలని గ్రామ, మండల నాయకులు నిర్ణయించారు. మంగళవారం రాత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ఇన్‌చార్జి గేదెల శేషు, మండల అధ్యక్షుడు కె. అచ్చింనాయుడు, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, జెడ్పీటీసీ దొండా రాంబాబు, కోఆపరేటివ్ అధ్యక్షుడు సుంకరి శ్రీను, మాజీ ఎంపీటీసీ సుంకరి గాంధీ, డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోవెల జనార్ధనరావు, మాజీ వైస్ ఎంపీపీ కోరుకొండ అప్పలనాయుడు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సీరా అర్జునరావు, ఉప సర్పంచ్ అప్పారావు, స్కూల్ కమిటీ చైర్మన్ పాతాళ సత్తిబాబు తదితరులు మృతుడు సూరిబాబు ఇంటికెళ్లి అతని భార్యకు సర్పంచ్ పదవి అప్పగిస్తామని హామీ ఇచ్చారు. అలాగే గత ఏడాది ఫిబ్రవరి నెల 11వ తేదీన గుండె పోటుతో మృతి చెందిన ఎంపీటీసీ –1 కొల్లి మహాలక్ష్మినాయుడు కుటుంబానికి న్యాయం జరిగేలా చేస్తామని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు.

ప్రభుత్వ ఖాజీ షేక్ అబ్దుల్లాకు సత్కారం



తారువా క్యాంపు కార్యాలయంలో అబ్దుల్లాను సన్మానిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలునాయుడు

చీడికాడ: మండల కేంద్రానికి చెందిన షేక్ అబ్దుల్లాను ఇటీవల అనకాపల్లి జిల్లాకు ప్రభుత్వ ఖాజీగా నియమించారు. మైనార్టీ మంత్రిత్వ శాఖ నుంచి ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేశారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలునాయుడు క్యాంపు కార్యాలయం వద్ద మంగళవారం అబ్దుల్లా మర్యాదపూర్వకంగా కలిసారు. గత పది సంవత్సరాల నుంచి కాకినాడ జిల్లా జగ్గంపేట సన్నీ జామియా మసీదులో ఇమామ్‌గా సేవలు అందిస్తూ మసీదులో ఎంతో మంది పిల్లలకు అరబిక్, ఉర్దూ భాషలు నేర్పించారు. ఈ సందర్భంగా అబ్దుల్లాను డిప్యూటీ సీఎం బూడి సత్కరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, స్థానిక నాయకుడు సుంకర శ్రీనివాసరావు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ సూర్యనారాయణ, మాడుగుల కోప్షన్ సభ్యురాలు షేక్ ఉన్నీసా బేగంతో పాటు ధర్మిశెట్టి కొండబాబు, అప్పలనాయుడు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

రీజినల్ కోఆర్డినేటర్ డా.పావని



డిజిటల్ స్క్రీన్‌పై అవగాహన కల్పిస్తున్న రీజనల్ కోఆర్డినేటర్ డా.పావని

నర్సీపట్నం: దేశ అభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలని ఉన్నత భారత అభియాన్ కార్యక్రమం రీజనల్ కోఆర్డినేటర్ డా.బి.పావని పేర్కొన్నారు. ఆంధ్ర యూనివర్శిటీ వారు రిషీ కళాశాలలో ఉన్నత భారత అభియాన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కోఆర్డినేటర్ పావని, ఏయూ యుబీఏ నోడల్ అధికారి ప్రొఫెసర్ జి.నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడమే ఉన్నత భారత అభియాన్ ముఖ్య ఉద్దేశమన్నారు. గ్రామాలను దత్తత తీసుకుని వాటి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. గ్రామాల అభివృద్ధి గురించి డిజిటల్ స్క్రీన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.చిన్నారావు, కళాశాల ప్రిన్సిపాల్ కోనా సతీష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సకాలంలో రోగులకు వైద్యసేవలందించాలి



అరుంధతినగర్‌లో రక్త పరీక్ష కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో హేమంత్

అనకాపల్లిటౌన్: ప్రభుత్వ ఆసుపత్రులకు బడుగు, బలహీన వర్గాల రోగులు వివిధ రకాలైన సమస్యలతో వస్తారని, అటువంటి రోగులకు సకాలంలో వైద్యసేవలు అందించాలని డీఎంహెచ్‌వో ఏ.హేమంత్ అన్నారు. స్థానిక పట్టణంలో గొల్లవీధి, అరుంధతినగర్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మంగళవారం పరిశీలించి అక్కడ రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. గ్రామస్థాయి నుంచి ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా జీవించాలని ప్రభుత్వం వైద్యానికి పెద్దపీట వేసిందని, గ్రామాల్లో విలేజ్ క్లినిక్‌ల ద్వారా రోగులకు సకాలంలో వైద్యసేవలు అందిస్తున్నట్టు తెలిపారు. అంతకు ముందు ప్రాథమిక ఆరోగ్యం కేంద్రాల్లో రక్తపరీక్షలు రికార్డులను, మందుల విభాగాల నిల్వ పట్టికలను ఆయన పరిశీలించారు.

టేకు కలప స్వాధీనం



టేకు కలపను స్వాధీనం చేసుకున్న రేంజర్ లక్ష్మీనర్సు

నర్సీపట్నం: నర్సీపట్నం రేంజర్ పరిధి కోటవురట్ల మండలం, బంగారయ్యపేటలో అనధికారికంగా నిల్వ చేసిన 35 టేకు మానులను స్వాధీనం చేసుకున్నామని డీఎఫ్‌వో రాజారావు తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు రేంజర్ లక్ష్మీనర్సు, సిబ్బంది మంగళవారం దాడులు నిర్వహించి నిల్వ చేసి ఉన్న టేకు కలపను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. కలప నిల్వ చేసిన బంగారయ్యపై కేసు నమోదు చేశామని డీఎఫ్‌వో తెలిపారు.

కేబుల్ దొంగ అరెస్ట్

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్‌లోని ప్రైవేటు యార్డు నుంచి కాపర్ కేబుల్‌ను దొంగిలించిన వ్యక్తిని సీఐఎస్ఎఫ్ సిబ్బంది పట్టుకుని పోలీసులకు అప్పగించారు. వివరాలివి.. స్టీల్‌ప్లాంట్ సమీప ప్రాంతంలో ఉంటున్న సూరాడ పోలయ్య మంగళవారం అప్పికొండ కాలువ నుంచి రహస్యంగా స్టీల్‌ప్లాంట్‌లోకి ప్రవేశించి బెల్ యార్డ్ నుంచి కాపర్ కేబుల్‌ను దొంగిలించి తరలిస్తుండగా సీఐఎస్ఎఫ్ సిబ్బంది పట్టుకున్నారు. అతని నుంచి రూ. 6 వేలు విలువైన 25 మీటర్ల కాపర్ కేబుల్‌ను స్వాధీనం చేసుకున్నారు.

క్లుప్తంగా

ఘనంగా ముత్యమాంబ ఉత్సవం


తాళ్లపాలెంలో ముత్యమాంబ విగ్రహానికి నగలతో అలంకరణ

కశింకోట: మండలంలోని తాళ్లపాలెం సంతలో వెలసిన ముత్యమాంబ అమ్మవారి ఉత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారిని నగలతో అందంగా అలంకరించి, నిమ్మకాయల దండ, పూలదండలు వేసి పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి లగిశెట్టి గణేష్ ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

మోదీ పాలనలో రైతు సంక్షేమం


సమావేశంలో మాట్లాడుతున్న ద్వారపురెడ్డి పరమేశ్వరరావు

అనకాపల్లిటౌన్: కేంద్రంలో మోదీ అధికారం చేపట్టిన తరువాత వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో రైతులకు మేలు జరుగుతోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు అన్నారు. స్థానిక చదువులవారివీధి పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 9 ఏళ్ల బీజేపీ పాలనలో రైతులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు పేర్కొన్నారు. 70 ఏళ్ల కాలంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా, డీబీటీ పద్ధతిలో లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకు నగదు జమ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎ.కొండబాబు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బి.రమేష్, మండల అధ్యక్షుడు వి.నర్సింగ్‌యాదవ్ పాల్గొన్నారు.

కాపు సంక్షేమ సేన ఆవిర్భావ వేడుకలు నేడు

అనకాపల్లిటౌన్: స్థానిక కోట్నివీధి కల్యాణ మండపంలో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు కాపు సంక్షేమ సేన ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు సేన ప్రతినిధి రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తూర్పుకాపు, తెలగ, బలిజ, ఒంటరి, గాజుల కాపు, మున్నూరు కాపు సభ్యులు అందరూ హాజరుకావాలని కోరారు. మర్ని వివరాలకు 9553115056, 9849463550 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

అనకాపల్లి సినిమాలు

బేబి	రాజా
మెగ్ 2	సత్యనారాయణ స్క్రీన్-1
సూర్య s/o కృష్ణన్	సత్యనారాయణ స్క్రీన్-2
బిజినెస్‌మేన్	షిర్డిసాయి
బ్లడ్ అండ్ చాక్లెట్	పర్తిసాయి
ఎల్‌జీఎం	వెంకటేశ్వర
అన్నపూర్ణ ఫొటో స్టూడియో	శ్రీసత్య
బ్రో	రామచంద్ర

బెల్లం ధరలు



అనకాపల్లి బెల్లం మార్కెట్‌కు మంగళవారం 192 బెల్లం దిమ్మలు వచ్చాయి.

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
మొదటి రకం	-	-
రెండో రకం	3,910	3,930
మూడోరకం	3,100	3,810

రక్త నిల్వలు

అనకాపల్లిటౌన్: జిల్లా ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 54 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఏ పాజిటివ్-3 యూనిట్లు, ఏ నెగెటివ్-2 యూనిట్లు, బీ పాజిటివ్-25 యూనిట్లు, ఓ పాజిటివ్-21 యూనిట్లు, ఓ నెగెటివ్-1 యూనిట్, ఏబీ పాజిటివ్-2 యూనిట్లు శుద్ధి చేసిన రక్తం నిల్వఉంది. అవసరమైన వారు వైద్యాలయం బ్లడ్‌బ్యాంకు ప్రతినిధి గంగయ్య(9848418400)ను సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లిటౌన్: ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా మంగళవారం 391 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 349 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీ(9441108144)ని సంప్రదించవచ్చు.

ప్రభుత్వ పాలిటెక్నిక్‌కు కార్పొరేట్ లుక్

- రూ.25 లక్షలతో ఆధునిక కంప్యూటర్ ల్యాబ్
- అందుబాటులోకి అధునాతన సాంకేతికత
- ఏడాదిలోనే మారిన కళాశాల రూపురేఖలు

పాలిటెక్నిక్‌తో కొలువులు పక్కా.. అన్నది విద్యార్థులు నమ్మకం. నేటి సాంకేతిక యుగంలో నైపుణ్య శిక్షణ ప్రాధాన్యత ఏర్పడింది. సీఎం జగన్ పాలనలో సాంకేతిక విద్యకు మరింత తోడ్పాటు దక్కింది. అందుకు నిదర్శనం అనకాపల్లిలోని రేబాకలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలేనంటే అతిశయోక్తి కాదు. ఏడాదిలోనే ఆధునిక వసతులు, ల్యాబ్‌ల ఏర్పాటుతో విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ అందిస్తోంది.


కార్పొరేట్ స్థాయి కంప్యూటర్ ల్యాబ్‌లో శిక్షణ


ప్రత్యేక ఆకర్షణగా కళాశాల భవనం

తుమ్మపాల: ఆధునిక సాంకేతిక యుగంలో డిప్లమో విద్యార్థులకు డిమాండ్ పెరిగింది. ఈ దిశగా రేబాకలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సకల వసతులతో సిద్ధమైంది. కంప్యూటర్ ఇంజినీరింగ్ టూల్స్, అప్లికేషన్స్‌లో ఇంటెన్సివ్ ట్రైనింగ్ ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచుతోంది. కార్పొరేట్ కళాశాలల్లో కూడా లేనన్ని ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని, విద్యార్థులకు మెరుగైన శిక్షణ ఇస్తోంది. కంప్యూటర్ ఇంజినీరింగ్‌లో ప్రాథమిక భావనల్ని పూర్తి స్థాయిలో వంటబట్టించుకునేలా విద్యార్థుల్ని తీర్చిదిద్దుతోంది.

ఏడాదిలోనే మారిన రూపురేఖలు

అనకాపల్లి మండలం రేబాకలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గడిచిన ఏడాది కాలంగా అనేక మార్పులు సంతరించుకున్నాయి. పరిశ్రమల్లో స్థానిక యువతకు 75 శాతం ఉపాధి అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. దీంతో పరిశ్రమలకు కావాల్సిన అన్ని నైపుణ్యాలను కళాశాల స్థాయిలోనే అందించేలా సీఎం జగన్ సాంకేతిక కళాశాలల అభివృద్ధికి కోట్ల రూపాయలు వెచ్చించారు. దీంతో అనకాపల్లికి శాశ్వత భవనాలతో పాటు, ప్రభుత్వం అందించిన ప్రోత్సాహంతో కార్పొరేట్‌ను మించిన స్థాయిలో ఈ కళాశాల అభివృద్ధి చెందింది. మౌలిక వసతుల కల్పనలో భాగంగా తొలి విడతలో రూ.10 లక్షలతో ఎలక్ట్రికల్ ల్యాబ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి చేశారు. కళాశాల భవనాలను ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దారు.

రూ.25 లక్షలతో కంప్యూటర్ ల్యాబ్

ప్రైవేట్/కార్పొరేట్ కళాశాలల్లో కూడా లేని హంగుల్ని ఈ కళాశాలలో ఏర్పాటు చేశారు. కళాశాల అభివృద్ధికి రాష్ట్ర సాంకేతిక, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ సి.నాగరాణి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆహ్లాదకర వాతావరణం, వసతుల మెరుగుకు గత ఏడాది రూ.6 లక్షలు మంజూరు చేశారు. విద్యార్థుల్లో సృజనను గుర్తించిన ఆమె అదనంగా రూ.25లతో ఆధునిక లోటస్ వైర్‌లెస్ టెక్నాలజీ గల 30 కంప్యూటర్లతో కంప్యూటర్ ల్యాబ్‌ను ఇటీవల ప్రారంభించారు. విద్యార్థుల నూతన ఆవిష్కరణలకు వీలుగా ఆధునిక సాఫ్ట్‌వేర్లను పొందుపరిచారు. కళాశాలలోని మొత్తం 360 మంది విద్యార్థులకు తరగతుల వారీగా ల్యాబ్ నిర్వహించి, వారి సందేహాల నివృత్తికి, నైపుణ్యాల అభివృద్ధికి అధ్యాపకులు కృషి చేస్తున్నారు.

చాలా ప్రాజెక్టులకు రూపకల్పన చేశాం



నేను కాలేజీలో చేరిన మొదటి ఏడాది కంప్యూటర్ ల్యాబ్ లేదు. ఇపుడు ఆధునిక ల్యాబ్‌తో ప్రాజెక్టు పొందా, వాయిస్ అసిస్టెన్స్ ఫర్ సిస్టమ్, జీపీఎస్ ట్రాకర్, రోబోట్ డైనమిక్ వెబ్‌సైట్ వంటివి డెవలప్ చేశాం. సహ విద్యార్థులు అభిరామ్, సత్యదత్తా, విశ్వనాథ్‌లతో కలిసి ఙ్ఞ్నాఙ ఙ్ఞ్ను-ఙ్ఞ్. జీ రూపొందించి, రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించాం. రిజల్ట్స్ కోసం ఎదురుచూస్తున్నాం.

– వాసనాబి నిఖిత్‌నాగ్, సీఎంఈ ఫైనల్ ఇయర్

ప్రోగ్రామింగ్ స్కిల్స్ పెంచుకుంటున్నాం



అత్యాధునిక కంప్యూటర్లతో కూడిన కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుతో ప్రోగ్రామింగ్‌లో నైపుణ్యాలను మాకు మేమే పెంపొందించుకుంటున్నాం. కంప్యూటర్లలో మాకు అవసరమైన అన్ని సాఫ్ట్‌వేర్లు, అప్‌డేటెడ్ వెర్షన్లను అందుబాటులో ఉంచారు. ఫ్యాకల్టీ కూడా మమ్మల్ని నిత్యం ప్రోత్సహిస్తున్నారు.

– కె.సాయి సాక్షిత, సీఎంఈ సెకండ్ ఇయర్

అందుబాటులోకి ఆధునిక పరిజ్ఞానం



రాష్ట్ర సాంకేతిక, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ నాగరాణి సహకారంతో కళాశాల రూపురేఖలు పూర్తిగా మారాయి. ఇప్పటికే మా కళాశాల ఎన్‌బీఏ గుర్తింపు సాధించింది. విద్యార్థులు కళాశాల స్థాయిలోనే సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకునేందుకు వీలుగా అన్ని సౌకర్యాలను అందిస్తున్నాం. ఆధునిక కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేశాం. విద్యార్థులు దీని సాయంతో సాఫ్ట్‌వేర్ డెవలప్, వెబ్‌లింక్స్, యాప్ తయారీలను ప్రోత్సహిస్తున్నాం.

– ఐవీఎస్ఎస్ శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్

సీఎం జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి


బంగారయ్యపేటలో చేనేత కార్మికుడు నేస్తున్న వస్త్రాన్ని పరిశీలిస్తున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్


ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను అందిస్తున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్

- నేతన్న నేస్తంతో చేనేత కుటుంబాల్లో వెలుగులు
- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో మంత్రి అమర్‌నాథ్

కశింకోట: నేతన్న నేస్తం పథకం అమలుతో చేనేత కార్మికుల కుటుంబాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వెలుగులు నింపారని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ, వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. మండలంలోని తాళ్లపాలెం శివారు బంగారయ్యపేటలో మంగళవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక చేనేత కుటుంబాలతోపాటు ఇతర కుటుంబాలకు ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా వారు మంత్రితో మాట్లాడుతూ చేనేత కుటుంబాలకు నేతన్న నేస్తం, పింఛన్ల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించి సీఎం జగన్ తమకు అండగా నిలుస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. మంత్రి వారినుద్దేశించి మాట్లాడుతూ నేతన్న నేస్తం పథకం ద్వారా ఏడాదికి రూ.24 వేలు వంతున ఇప్పటికే 5 విడతలుగా రాష్ట్రంలోని చేనేత కార్మికులకు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించిందన్నారు. స్థానికంగా ఉన్న 13 మంది చేనేత కార్మికులకు వచ్చే నెల నుంచి ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామన్నారు.

విద్యార్థులకు అమ్మ ఒడి, 45 ఏళ్లు దాటిన మహిళలకు వైఎస్సార్ ఆసరా, రైతులకు రైతు భరోసా పథకాల కింద ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తూ అన్ని వర్గాల వారినీ ఆదుకుంటోందన్నారు. సంక్షేమంతోపాటు, రాష్ట్రాభివృద్ధికి విశేష కృషి చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించి, మరింత సుపరిపాలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అభ్యర్థించారు. స్థానిక సమస్యలపై మంత్రి ఆరా తీయగా, ఇంటింటి కుళాయిల ఏర్పాటు, మురుగునీటి కాలువ నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరారు. స్పందిన మంత్రి జల్ జీవన్ మిషన్ కార్యక్రమంలో ఇంటింటి కుళాయిలు ఏర్పాటు చేస్తామన్నారు. మురికి కాలువలు నిర్మించడానికి, ఇళ్ల కాలనీ వద్ద బోరు ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. బసవేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించిన ఆయన నిర్వాహకుల అభ్యర్థన మేరకు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. సాంబమూర్తి ఆలయాన్ని కూడా మంత్రి దర్శించారు. ఆయనకు ఆలయ నిర్వాహకులు పూలమాలలు వేసి కండువాలు కప్పి ఘన స్వాగతం పలికారు. చేనేత కార్మికులు నేత వేసే విధానాన్ని మంత్రి ఆసక్తిగా తిలకించారు.

కార్యక్రమంలో ఎంపీపీ కలగా లక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు దంతులూరి శ్రీధర్‌రాజు, వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, పార్టీ మండలాధ్యక్షుడు మలసాల కిషోర్, మాజీ అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు, మండల సచివాలయాల కన్వీనర్ కలగా గున్నయ్యనాయుడు, ఎంపీటీసీ సభ్యులు లగిశెట్టి భవాని, అద్దంకి సతీష్, వైఎస్సార్ సీపీ జిల్లా యువజన విభాగం కార్య నిర్వాహక కార్యదర్శి లగిశెట్టి గణేష్, మాజీ సర్పంచ్ చిన్ని వల్లభనారాయణరావు, స్థానిక నాయకులు ఇందల ముసిలినాయుడు, చిన్ని జనార్దన్, చిన్ని రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు


వీధుల్లో తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటున్న సర్పంచ్ పెంటయ్యనాయుడు

అనకాపల్లి రూరల్: మేజర్ పంచాయతీ తుమ్మపాలలో కొణతాలవారి దిబ్బ, వెలగా వారి వీధుల్లో సర్పంచ్ తట్టా పెంటయ్యనాయుడు మంగళవారం పర్యటించారు. ఈ వీధుల్లో దీర్ఘకాలంగా ఉన్న సమస్యల గురించి స్థానిక మహిళలు, యువకులను అడిగి తెలుసుకున్నారు. అధ్వానంగా ఉన్న మురుగు కాల్వ, తాగునీటి సరఫరా సమస్యలను స్థానికులు సర్పంచ్ దృష్టికి తెచ్చారు. వీటి పరిష్కారానికి సంబంధిత ఇంజనీర్లు, అధికారులతో మాట్లాడి త్వరగా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కొణతాల చంటమ్మ, అర్జున్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బంగారయ్యపేటలో 'గడప గడపకు' నేడు

కశింకోట: మండలంలోని తాళ్లపాలెం శివారు బంగారయ్యపేట గ్రామంలో రెండో రోజు బుధవారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరగనుందని ఎంపీపీ కలగా లక్ష్మి, ఎంపీడీవో వి.వి.రవికుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ హాజరై, ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు, స్థానిక సమస్యలను తెలుసుకుంటారని పేర్కొన్నారు. వివిధ విభాగాల అధికారులు, స్థానిక నాయకులు, పార్టీ అభిమానులు పాల్గొనాల్సిందిగా కోరారు.

ఓటర్ సర్వేపై రాజకీయ పార్టీలతో భేటీ


వివిధ రాజకీయపార్టీ నేతలతో మాట్లాడుతున్న ఆర్డీవో చిన్నికృష్ణ

అనకాపల్లిటౌన్: ఈ నెల 21 వరకూ బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లతో ఓటర్ల సర్వే ప్రక్రియను పక్కాగా నిర్వహించనున్నట్లు ఆర్డీవో ఏజే చిన్నికృష్ణ తెలిపారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం వివిధ రాజకీయపార్టీ నాయకులతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల పరిశీలనలో ఎక్కడైన మార్పులు, చేర్పులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. రాజకీయపార్టీల నేతల సందేహాలను నివృత్తి చేశారు. సమావేశంలో ఆప్ నియోజకవర్గ కన్వీనర్ కొణతాల హరనాథ్‌బాబు, బీఎస్పీ ప్రతినిధి ఎస్‌వీవీ రామచంద్రరావు, కాంగ్రెస్ ప్రతినిధి ఐ.ఆర్.గంగాధర్, వామపక్ష పార్టీల ప్రతినిధి గంటా శ్రీరామ్, టీడీపీ ప్రతినిధి బోలిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

సబ్బవరం: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ బోకం సూర్యకుమారి అధ్యక్షతన బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రమేష్ నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటలకు ఈ సమావేశం ప్రారంభమవుతుందన్నారు. సమావేశంలో ప్రజా ప్రతినిధులు, పలు శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు విధిగా హాజరు కావాలని కోరారు.

నేడు సాయినగర్ కాలనీ రోడ్డుకు శంకుస్థాపన

సబ్బవరం: మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయతీ సాయినగర్ కాలనీలో 50 అడుగుల రోడ్డు విస్తరణ, నూతనంగా రోడ్డు నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేయనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కర్రి బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు రూ.40 లక్షల నిధులతో చేపట్టనున్న ఈ రోడ్డు పనులకు ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ చేస్తారని పేర్కొన్నారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు,నాయకులు,పార్టీ కార్యకర్తలు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

పకడ్బందీగా ఓటర్ల జాబితా పరిశీలన

ఆర్‌వో సత్యపద్మ


సమావేశంలో మాట్లాడుతున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్‌వో సత్యపద్మ

సబ్బవరం: మండలంలో ఓటర్ల జాబితా పరిశీలన, ఇంటింటి సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి సత్యపద్మ బీఎల్‌వోలను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో బీఎల్‌వోలతో ఓటర్ల జాబితా పరిశీలనపై ఆమె మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం నిర్వహిస్తున్న సర్వేను ఈ నెల 21 నాటికి సమగ్రంగా పూర్తి చేయాలని ఆదేశించారు. బీఎల్‌వోలు అంతా రికార్డులు నిర్వహించాలని, క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే సందేహాలు, సమస్యలపై తమను సంప్రదిస్తే నివృత్తి చేస్తామని తెలిపారు. సర్వేపై పోలింగ్ కేంద్రాల వారీగా బీఎల్‌వోలను ఆరా తీశారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి. సత్యనారాయణ, ఎంపీడీవో రమేష్ నాయుడుతో పాటు డిప్యూటీ తహసీల్దార్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం బయలు దేరిన 'సమరసతా' సభ్యులు

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురంతో పాటు పలు మండలాల నుంచి సమరసతా సేవా ఫౌండేషన్ సభ్యులు మంగళవారం శ్రీశైలం బయలుదేరారు. ఈ నెల 9 నుంచి మూడు రోజుల పాటు శ్రీశైలంలో జరగనున్న సమరసతా సేవా ఫౌండేషన్ రాష్ట్ర(ప్రాంత) సమావేశంలో వీరు పాల్గొననున్నారు. బయలుదేరిన వారిలో అనకాపల్లి జిల్లా ధర్మ ప్రచారకులు సక్కా సత్యనారాయణ, అచ్యుతాపురం సబ్ డివిజన్ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు, పరవాడ వెన్నెల అప్పలనాయుడు, తవ్వా సన్యాసిశెట్టితో సహా పలువురు ప్రతినిధులు ఉన్నారు.

దేశపాత్రునిపాలెంలో అంధకారం


దేశపాత్రునిపాలెం రైల్వే కూడలి వద్ద వెలగని హైమాస్ట్ లైటు

పరవాడ: జీవీఎంసీ 79వ వార్డు దేశపాత్రునిపాలెంలో వీధి దీపాలు వెలగకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మెయిన్‌రోడ్డులో వీధి దీపాలు వెలగకపోవడంతో ప్రయాణికులు, గ్రామ ప్రజలు అంధకారంలో అవస్థలు పడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే రైల్వే వంతెన కూడలిలో ఏర్పాటు చేసిన హైమాస్ట్‌లైట్ కొంత కాలం నుంచి వెలగడం లేదు. ఫలితంగా కూడలిలో అంధకారం వల్ల ప్రయాణికులు అగచాట్లకు గురికావాల్సి వస్తోంది. రాత్రి సమయంలో ఎన్టీపీసీ నుంచి బూడిద సరఫరా చేసే భారీ వాహనాలతో కూడలి ఎల్లప్పుడు రద్దీగా ఉండడం వల్ల యలమంచిలి, గాజువాక ప్రాంతాల నుంచి రాకపోకలు సాగించే వారు ఇబ్బంది పడుతున్నారు. వీధి దీపాలకు మరమ్మతులు చేయించి వెలిగే విధంగా ఈపీడీసీఎల్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

ఆలయాలకు రూ.2.50 లక్షల వితరణ

మునగపాక: మండలంలోని నాగులాపల్లిలో నిర్మిస్తున్న దేవాలయాలకు మాజీ వైస్ ఎంపీపీ దొడ్డి వరాహ సత్యనారాయణ, దొడ్డి బుజ్జి రూ.2.50 లక్షల విరాళాలను మంగళవారం అందించారు. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయం, వేంకటేశ్వరాలయాల అభివృద్ధికి తమ వంతు సాయం అందించి, భక్తిని చాటుకున్నారు. హైందవ సంస్కృతీ, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యల్లపు భాస్కరరావు, ఎంపీటీసీ మళ్ల కాశీ సురేష్, గ్రామ పెద్దలు రాజునాయుడు, కోటేశ్వరరావు, నూకాలయ్య తదితరులు పాల్గొన్నారు.

భూ రీసర్వే వేగవంతానికి కృషి

మునగపాక: గ్రామాల్లో భూ రీ సర్వే పనులను వేగవంతం చేయాలని తహసీల్దార్ ప్రకాశరావు కోరారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం వీఆర్వోలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వే పనుల్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. రైతులకు ముందస్తు సమాచారం అందించాలన్నారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో సరిహద్దు రాళ్లు పాతేలా చూడాలన్నారు. రీసర్వే ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలని తెలిపారు. సమావేశంలో డీటీ వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఓటరు జాబితా సవరణలో అప్రమత్తం

అచ్యుతాపురం(అనకాపల్లి): ఓటర్ల జాబితా సవరణ, మార్పులు, చేర్పుల్లో అందరూ అప్రమత్తంగా ఉండాలని, నకిలీ ఓట్లను తొలగించేందుకు అందరూ సహకరించాలని యలమంచిలి నియోజకవర్గ ఈఆర్‌వో జ్ఞానవేణి సూచించారు. మంగళవారం అచ్యుతాపురం మండలంలోని రామన్నపాలెం నేవల్ బేస్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లతో ఆమె సమావేశమయ్యారు. ఓటరు జాబితా సవరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షించారు.

రూ.20 లక్షలతో సీసీ డ్రైన్ పనులకు శ్రీకారం


సీసీ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ గొర్లి సూరిబాబు

అనకాపల్లి రూరల్: కొత్త తలారివానిపాలెం ప్రజలకు ఎంతో కాలంగా ప్రధాన సమస్యగా ఉన్న సీసీ డ్రైన్ పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చొరవతో ఇక్కడ డ్రైన్ నిర్మాణానికి మండల పరిషత్ నిధులు రూ.20 లక్షలు మంజూరయ్యాయి. దీంతో డ్రైన్ నిర్మాణ పనులకు మంగళవారం ఎంపీపీ గొర్లి సూరిబాబు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో సంక్షేమం, అభివృద్ధి సమప్రాధాన్యతగా జరుగుతున్నాయన్నారు. గత నాలుగేళ్లలో గ్రామ పరిపాలనలో ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారని కొనియాడారు. మారుమూల గ్రామాల్లో కూడా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఎంతో కాలంగా పరిష్కారానికి నోచుకోని డ్రైన్ సమస్యను పరిష్కరించడానికి కృషి చేసిన మంత్రి, ఎంపీపీ, స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలకు గొలగాం, కొత్త తలారివానిపాలెం ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గొలగాం సర్పంచ్ నలపరెడ్డి లక్ష్మీనరసింహ, వార్డు సభ్యుడు కరెడ్ల శ్రీను, ఏఈ కుమార్‌రాజా, కె.కనకబాబు, వేపాడ సంతోష్, నారపిన్ని మాధవ, తలారి రమేష్, శంకరం సర్పంచ్ పసుపులేటి లక్ష్మి, పసుపులేటి రామకృష్ణ, కరణం సత్తిబాబు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

11, 12 తేదీల్లో బోధనా పద్ధతులపై సదస్సు


సెమినార్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దాడి రత్నాకర్

అనకాపల్లిటౌన్: స్థానిక డైట్ కళాశాలలో యూజీసీ న్యాక్ ద్వారా కళాశాల అంతర్గత నాణ్యత హామీ కేంద్రం ఆధ్వర్యంలో 'ఊహించదగిన ఫలితం కోసం బోధనాపరమైన పద్ధతుల'పై ఈ నెల 11, 12 తేదీల్లో సెమినార్ నిర్వహించనున్నట్లు కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ తెలిపారు. కళాశాల ఆవరణలో సెమినార్ పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి అవకాశాలకు అనుగుణంగా ఆధునిక పద్ధతుల ద్వారా విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. రెండు రోజుల సెమినార్‌లో పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠరావు, అధ్యాపకులు కె.పార్వతి, ఈశ్వరరావు, ఎ.కృష్ణనాగ్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

అధ్వానంగా కారిడార్ రోడ్డు


గుంతలతో నిండిన ఎన్టీపీసీ కారిడార్ రహదారి

పరవాడ: సింహాద్రి ఎన్టీపీసీ యాజమాన్యం నిర్మించిన ఎన్టీపీసీ-లంకెలపాలెం కారిడార్ రహదారి అధ్వానంగా మారింది. సింహాద్రి పవర్ ప్లాంటు నుంచి లంకెలపాలెం వరకు సుమారు 7 కిలోమీటర్ల రహదారిని కొన్నేళ్ల కిందట వేశారు. ఎన్టీపీసీ నుంచి వచ్చే బూడిద, చెరువుల నుంచి బూడిద తరలించే భారీ వాహనాలు నిత్యం వందల సంఖ్యలో రాకపోకలు సాగించడం వల్ల రహదారి గోతులమయంగా మారింది. దీంతో ప్రయాణికులు, వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఏ మాత్రం వర్షం పడినా రహదారి మొత్తం బురదమయంగా మారుతోంది. దీంతో రహదారిలో రాకపోకలు సాగిస్తున్న కలపాక, గొల్లలపాలెం, పి.బోనంగి గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఎన్టీపీసీ అధికారులు స్పందించి రహదారి మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.